# విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం

పాలెం శ్రీకాంత్ రెడ్డి

**ఆర్.మల్లవరం (రేణిగుంట), న్యూస్‌టుడే:** విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని, జ్ఞానం తరగతి గదులకే పరిమితం చేయరాదని తెలుగు సాంకేతిక నిపుణుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రఖ్యాత అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ సంస్థ ఫోర్‌సాఫ్ట్ సీఈవో పాలెం శ్రీకాంత్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆర్.మల్లవరం సమీపంలోని శ్రీ ఇంజినీరింగ్ కళాశాలలో 'సాంకేతిక పరిజ్ఞానం- నైపుణ్యత'పై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా జరుగుతున్న అంతర్జాతీయ మార్పులకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను పొందడానికి సృజనాత్మకత, ధైర్యం, సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. కేవలం 6 నెలల్లోనే కృషితో సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించవచ్చని తెలిపారు. నైపుణ్యత సాధించిన విద్యార్థులు మరొకరిపై ఆధారపడకుండా స్వతహాగా పరిశ్రమలు నెలకొల్పవచ్చన్నారు. మనకున్న వనరులను సద్వినియోగం చేసుకుని దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలని, వివిధ దేశాలతో పోటీ పడాలని తెలిపారు. విద్యార్థులు బాధ్యతగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో జరుతున్న అవినీతి, లంచగొండితనంపై జాగ్రత్తపడి తమను తాము రక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాఘవులు, సాప్స్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కోడూరు సుబ్రమణ్యం, తెలుగు సాంకేతిక నిపుణుల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌చౌదరి, సాప్స్ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, కళాశాల ఛైర్మన్ దామోదరం, డైరెక్టర్ ఆనంద్, ప్లేస్‌మెంట్ అధికారి బాబునాయుడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాలెం శ్రీకాంత్‌రెడ్డి, పాల్గొన్న ప్రముఖులు, విద్యార్థులు